# దీపారాధన

## పద్ధతులు - ఫలితాలు



దీపం ఎలా వెలిగించాలి? ఎప్పుడు వెలిగించాలి?

ఏ ప్రమిదలో, ఎన్ని వత్తులతో వెలిగిస్తే.. ఎలాంటి ఫలితం?

దీపారాధన వ్రతాలు, శ్లోకాలు

**దీపారాధనతో దైవానుగ్రహం పొందే**

**ఆచారాలు.. సాంప్రదాయాలు**

# ప్రస్తావన

సనాతనధర్మంగా వినుతికెక్కిన భారతీయ ఆధ్యాత్మిక సాధనలో భగవదనుగ్రహం పొందడానికి, మోక్ష ప్రాప్తికి, ఇహలోకపరంగా ఒడిదుడుకులు లేని జీవితాన్ని గడపడానికి పలురకాల ఉపచారాలను, ఆచార సాంప్రదాయాలను నిర్దేశించడం జరిగింది. ఆయా ఆచారాల పట్ల సరైన పరిజ్ఞానం కలిగి ఆచరించడం వలన మాత్రమే తగిన ఫలితం లభిస్తుంది. దైవారాధనలో బొట్టు పెట్టుకోవడం, నమస్కరించడం దగ్గర్నించి ప్రతి అంశానికి ధర్మ నిర్దేశితమైన ఒక ప్రక్రియ ఉంది. వాటిని తెలుసు కోకుండా మనకు తోచిన రీతినో ఆచరించడం వలన ఫలం దక్కకపోగా కొన్ని సందర్భాలలో ప్రతికూల ఫలితాలు కలిగే ప్రమాదం కూడా ఉంది. అందుకే భగవదారాధనలో షోడశోపచారాలతో పాటు, ప్రత్యేకంగా పేర్కొన్న ఉపచారాల గురించి తగు పరిజ్ఞానాన్ని అందించాలనే మా సత్సంకల్పానికి 'దీపారాధన'తో శ్రీకారం చుడుతున్నాం.

ప్రతిరోజూ దేవుడి దగ్గర దీపం వెలిగించి దణ్ణం పెట్టుకునే నిత్యకృత్యంతో పాటు లక్షవత్తులతో దీపారాధన చేసే మహాక్రతువు వరకూ పలురకాల దీపా

రాధనలు, ప్రమిదలు, వత్తులు, నూనెలు, ఆరాధన శ్లోకాలు, ఫలితాలు, దీపారాధన వ్రతాలు, దీపదానాలు.. ఇలా దీపంతో ఇష్టకామ్యాలను, భగవ దనుగ్రహాన్ని సిద్ధింపజేసుకునే సమగ్ర వివరాలతో ఈ సంకలనాన్ని మీకు అందిస్తున్నాం.

ఈ దీపారాధన మీ జీవితాల్లో వెలుగులు నింపు తుందని ఆశిస్తున్నాం.



# దీపారాధన

## పద్ధతులు - ఫలితాలు

### శ్లోకం

**దీపం జ్యోతి పరబ్రహ్మ। దీపం జ్యోతి జనార్ధన:**
**దీపేన హరతే పాపం। సంధ్యాదీపం నమోస్తుతే!**

### శ్లోకం

**భోదీప। బ్రహ్మరూపోసి। జ్యోతిషాం పతిరవ్యయ:**
**సౌభాగ్యం దేహి పుత్రాంశ్చ।**
**సర్వాన్ కామాంశ్చ దేహిమే**

హైందవ సంస్కృత సాంప్రదాయాలలో, ఆధ్యాత్మిక తత్త్వములో 'దీపం' ఒక విశిష్ట స్థానం కలిగివుంది. దీపం పరబ్రహ్మ స్వరూపం దీపారాధన పరమేశ్వరానుగ్రహాన్ని

ప్రసాదించే మహిమాన్వితమైన దివ్యారాధన. మనసా, వాచా, కర్మణా, భక్తి భావం నిండిన చిత్తంతో చేసే దీపారాధన సకల పాపాలను హరించి, సర్వసౌభాగ్యాలను అందిస్తుంది. భగవదనుగ్రహాన్ని పొందడానికి, దివ్యజ్ఞానాన్ని సముపార్జించడానికి, ఆత్మ జ్ఞానాన్ని అర్థం చేసుకోవడానికి దీపారాధన ఒక పవిత్ర సోపానం.

## శ్లోకం

**దీపనాచ్చైన జ్ఞానస్త పాలనాత్ సర్వకాలికం**
**వేదం దీపమితి ప్రోక్త: జ్ఞానదీపం సుభాస్వరం!**

సంవత్సరంలోని పన్నెండు మాసములలో కూడా వివిధ తిథి, వార, నక్షత్ర, పురాణ ప్రాశస్త్య సందర్భాలలోనూ ప్రత్యేక దీపారాధనలు చేసే విధానాన్ని మన శాస్త్రాలు ప్రకటించాయి. దీపారాధన మన నిత్యజీవితంలోని దినచర్యతో పాటు, వివిధ ఉపచారాలలో, క్రతువులలో శుభకార్యాలలో ఒక దైవారాధన సాంప్రదాయంగా విలసిల్లుతోంది.

# వివిధ దీపారాధన సాంప్రదాయాలు

## ధ్యాన దీపారాధన

దైవారాధనలో భగవంతుని ముందు కూర్చున్నప్పు డు ఏకాగ్రత ఎంతో అవసరం. ఎంత సాధన చేసినా, చంచలమైన ఈ మనస్సు అటూ ఇటూ పరుగులి డుతుంది. దృష్టిని పరమాత్మునిపై కేంద్రీ కరించనివ్వదు. దాన్ని కట్టడి చేయడానికి, మనసు దేవునియందే లగ్నం కావడానికి, పరమాత్మపైన ధ్యానం ఉండేలా చేసేది **ధ్యానదీపం**. దీనినే **నిశ్చలదీపం** అని కూడా అనవచ్చు. ముఖ్యంగా ఇంటిలో పూజా మందిరంలో, లేదా గాలి ప్రసరిం చకుండా ఉండే ప్రదేశం చూసుకోవాలి. అటువంటి వాతావరణంలో వెలిగించే దీపం నిశ్చలంగా ఉం టుంది. ఆ నిశ్చల దీపం సమక్షంలో మీరు కూర్చు న్నప్పుడు, మీ మనసు

కూడా నిశ్చలమై భగవత్ ధ్యానంలోనే నిమగ్న మవుతుంది.

నిశ్చల దీపారాధన చేయు సమయంలో పఠించ వలసిన శ్లోకం

## శ్లోకం

**యధా దీపో నివాతస్థో నేంగతే సోపమాశృతా।**
**యోగి నోయత చిత్త స్వయంజతో యోగమాత్మన:॥**

# గాయత్రీ దీపారాధన

దీపాన్ని గాయత్రీ మాతగా, మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతీ, ఏకస్వరూపాత్మకంగా భావించి ఆరాధిస్తే గాయత్రీ అనుగ్రహానికి పాత్రులవుతారు. ఈ ఆరాధనలో జ్యోతి వెలిగించి 'ఏకాకిన్యైనమ:' అని నమస్కరించాలి. ఈ విధంగా ప్రతినిత్యం చేసే దీపారాధన వలన ముఖంలో మంచి తేజస్సు వస్తుంది. అనారోగ్యం దరిచేరదు. మీ ప్రతికూల శక్తులు నిర్వీర్యం అవుతాయి.

# శుక్రవారం - సంధ్యాదీపారాధన

శుక్రవారం సాయం సంధ్యాసమయం మహాలక్ష్మీదేవి

**End of Preview.**

**Rest of the book can be read @**

[http://kinige.com/book/Deeparadhana](http://kinige.com/book/Deeparadhana)

* * *